www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 20, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



# ఇసుక రీచ్‌లను తహశీల్దార్లు పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 19: జిల్లాలో ఇసుక రీచులపై తహసిల్దార్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖాపురం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచును, రాంపురం గ్రామ శివారులో అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఇసుక రీచులపై సంబంధిత మండలాల తహసీల్దార్లు మిగతా 2లో..







# నూతన డ్రై క్లీనర్ దుకాణాన్ని ప్రారంభించిన ఝాన్సీరాజేందర్ రెడ్డి

- స్వయం ఉపాధి మార్గంలో యువత ముందుకు రావాలి

(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఫిబ్రవరి 19:

దేవరుప్పుల మండల కేంద్రంలో యువజన నాయకులు రెడ్డిరాజుల యకన్న డ్రైక్లినర్స్ షాపు ఓపెనింగ్‌కి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని స్వయం ఉపాధి మార్గంలో యువత ముందుకు రావాలి అన్నారు. మిగతా 2లో..



# సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎంపీ కడియం కావ్య



- పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- త్వరలో కడియం ఫౌండేషన్ ద్వారా క్యాన్సర్ స్కానింగ్ ఏర్పాటు



(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఫిబ్రవరి 19:

స్టేషన్ ఘనపూర్‌లో గిరిజన వేషధారణలో బంజార మహిళలతో పాల్గొని సంప్రదాయ నృత్యం చేసిన ఎంపీ డా.కడియం కావ్య. ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన సంత్ సేవాలాల్ ఉత్సవ సమితి సభ్యులు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కడియం కుటుంబం అండగా ఉంటుంది.భాయ్ భియనా సేన రామ్ రామ్! అంటూ బంజారా భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించి అందరినీ ఆకట్టుకున్న ఎంపీ డా.కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ మండలం, శివునిపల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్స్‌లో సంత్ సేవలాల్ జయంతి వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మాజీ ఉపముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి గిరిజన సాంప్రదాయాల మిగతా 2లో..





## నూతన డ్రై క్లీనర్ షాపును ప్రారంభించిన

# ఝాన్సీ రాజేందర్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గంలో అడుగులు వేస్తూ, యువత తమకు తాముగా నిలదొక్కుకోవడం హర్షణీయమైన విషయం. ఇలాంటి వ్యాపారాలు స్థానికంగా ఉపాధిని పెంచడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు దోహదపడతాయి. రెడ్డిరాజుల యకన్న డ్రైక్లినర్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలు ఈ సేవలను వినియోగిం చుకుని, స్థానిక



వ్యాపారాలను ప్రోత్సహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, వ్యాపార సమాఖ్య ప్రతినిధులు, గ్రామ నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నాని అభినందనలు తెలియజేశారు.



## సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో

# ఎంపీ కడియం కావ్య

ప్రకారం భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశ్శీసులతో వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని జంతుబలులు, మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన ఆశయాలను గౌరవ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇచ్చిన మాట ప్రకారం ఏడాది కాలంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అధిస్తామని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి రోడ్లు కమీటిహాల్స్ నిర్మాణానికి తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు మంజూరు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు సమాజం బాగుంటుందన్నారు. త్వరలో కడియం ఫౌండేషన్ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కడియం కుటుంబం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పూర్వీకుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా ఉద్యోగులకు సెలవులు ఇచ్చామన్నారు. అన్ని వర్గాలు వైశ్యామ్యాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారులు, నాయకులు బంజారా మహిళలు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లను తహసిల్దార్లు పర్యవేక్షించాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిరంతర పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు చేసే వారిపై నిఘా ఉంచి, సదరు వ్యక్తులపై, వాహనాల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాంపురంలో ఇటీవల అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షణలో ఉంచాలని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, ఇతర రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టండి

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 19:**

ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. గ్రామాల్లో గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన వారు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణం చేసే సమయంలో పంచాయతీ కార్యదర్శులు ముగ్గు పోసిన ఫోటోలు తీసి సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా నగదు అందజేస్తామని 400 నుంచి 500 చదరపు అడుగులలో లబ్ధిదారులు తమకు నచ్చిన రీతిలో ఇంటిని నిర్మించుకోవచ్చు అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వారికి తహసిల్దార్ అనుమతితో ఇసుక ఉచితంగా పొందవచ్చని చెప్పారు.



# ట్రాక్టర్ అదుపుతప్పి మహిళ మృతి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 19:**



శుభకార్యానికి వెళ్తూ ట్రాక్టర్ అదుపుతప్పి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో నెలకొంది స్థానిక అదనపు ఎస్సై రాంజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామ శివారు బోటీ మీది తండా కు చెందిన మహిళ బానోత్ మంజుల 30 రాయపర్తి మండలం సన్నూరు శివారు సుభాష్ తండాకు శుభకార్యానికి వెళ్తూ మడిపల్లి శివారు సోమారపుకుంట తండా మూలమలుపు వద్ద ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి గుంతలోకి దూసుకెల్లడంతో బానోత్ మంజుల తలపై చాతి పై నుండి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి పాప తొమ్మిది సంవత్సరాలు, బాబు ఏడు సంవత్సరాలు వయసు గలవారు ఉన్నారు. ఈమె భర్త గతంలోనే చనిపోవడం జరిగిందని అదనపు ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర

**సదాశివపేట్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 19:** హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 395వ జయంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో బుధ వారం శివాజీ సేన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శివాజీ సేన కమిటీ సభ్యులు హిందూ బంధువులు. ముందుగా శివాజీ చౌక్ వద్ద కాషా యం జెండాను ఎగరవేసి శివాజీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సదాశివపేట పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించి శివాజీ మహారాజ్ కి జై, జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తిన సదాశివపేట పట్టణం, ఈ కార్యక్రమంలో యావత్ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు, పార్టీలకతీతంగా నాయకులు, యువకులు చిన్న పిల్లలు భారీగా పాల్గొన్నారు.



# పంచాయితి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

## యూనియన్ అధ్యక్షుడు తండాల ఆంజనేయులు

తొర్రూర్, ఫోకస్ న్యూస్ 19.02.2025



తొర్రూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణచందర్ రెడ్డికి యూనియన్ అధ్యక్షుడు తాండాల ఆంజనేయులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు దిగిపోయి నేటికీ 14 నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు పాత బకాయిలు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క జేబుల నుండి ఖర్చు పెడుతున్నారని ఆ ఖర్చు పెరిగిపోయి నేడు కార్యదర్శిల కుటుంబం వెళ్లదీయడానికి ఇబ్బందిగా ఉందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నిశాంత్, పుల్లూరి కార్తీక్, ప్రభు, శేఖర్, శ్రీకాంత్, శ్రావణి, నీరజ, శోభ, లెనిన్, సతీష్, సుమన్, రాజు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు,



# అగ్ని ప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫర్నిచర్ షాప్ బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రమాద సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుడు జీవన్ ను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి నష్టం విలువను అంచనా వేయాలని కోరారు. సుమారు అరకోటి విలువగల ఫర్నిచర్ పూర్తిగా కాలి బూడిద కావడంతో జీవన్ తీవ్రంగా నష్టపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్ చేసి జీవన్ ను పరామర్శించారు. వ్యాపారస్తులు అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో నష్టపోకుండా ఖచ్చితంగా బీమా కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, జోహేబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# 395 మహారాజ్ శివాజీ జయంతి వేడుకలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 19.02.2025

పెద్దవంగర మండలంలోని మరాఠా సామ్రాజ్య వీరుడు 395 మహారాజ్ శివాజీ జయంతి వేడుకల్లో యూత్ నాయకులు కూతురు అనుదీప్, శ్రీరాం వెంకటేశ్వర్లు, అనపురం రాజు పాల్గొన్నారు.బుధవారం మండల కేంద్రంలో శివాజీ 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ.. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటుపడుతూ, దేశ హితం కోసం ముందుకెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో ముద్రబోయిన శ్రీకాంత్, కసరబోయిన శివ, ఏదునూరి కళ్యాణ్, అనపురం సాగర్, కుక్కల మహేష్, దుండే రాము, హరీష్ దీకొండ శ్యామ్, ప్రవీణ్, కందుల అనిల్, రవీంద్ర చారి, శివ రామకృష్ణ, సాయి, యాట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తొర్రూరు, ఫోకస్ న్యూస్ 19.02.2025**

తొర్రూరు కేంద్రంలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గా ఆర్. లలిత, డీ ఈ ఓ గా ముఖేష్, ఎం ఈ ఓ గా సాయి ఈశ్వర్, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం ఎం శారదా దేవి అభినందించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం పరిపాల దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి దర్గా హుస్సేన్, హైమావతి, విమలాదేవి, రేణుక, రిజ్వానా, మౌనిక, మమత, పల్లవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులు సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలి



## -టీజీఎస్పీ కమాండెంట్ ఎన్ వి. సాంబయ్య

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పోలీసులు విధి నిర్వహణతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కూడా అలవర్చుకోవాలని టిజిఎస్పీ పదవ బెటాలియన్ (బీచుపల్లి) కమాండెంట్ ఎన్.వి సాంబయ్య అన్నారు. పదవ బెటాలియన్ లో శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరిన పోలీసు యువకులు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ సాంబయ్య తో పాటు అదనపు కమాండెంట్ జయరాజ్, అసిస్టెంట్ కమాండెంట్ పాణి, శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను భగవంతుడిలా చూసుకోవాలని హిత బోధ చేశారు. పోలీసు ఉద్యోగం సాధించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు పూనుకున్న నూతన పోలీసు సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆర్పి సింగ్, ఆర్ఎస్ఐలు శ్రీకాంత్, బొజ్యా నాయక్, ఏ ఆర్ఎస్ ఐ లు జనార్ధన చారి, భీమయ్య, అశోక్, రవీంద్ర నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



వనపర్తి నియోజకవర్గంలోని చిట్యాల, ఏదుల గ్రామాల్లో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు. చిట్యాలలో గోపాల్ రావు, ఏదులలో సుఖేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని సత్యనారాయణ స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయా కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్, రఘుపతి రావు, సత్యశీల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం






**తొర్రూరు ఫోకస్ న్యూస్ 19.02.2025**

సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ నూతన కమిటీ అధ్యక్షునిగా సోమ హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మార్క అరుణ్ కుమార్, కోశాధికారిగా బైన అనిల్, ఉపాధ్య క్షులుగా మొగిలి మల్లేశం, సంయుక్త కార్యదర్శు లుగా నీలం పెద్ద లక్ష్మయ్య, కల్లూరి నరసింహా రావు లు బుధవారం డివిజన్ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తాపీ మేస్త్రీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,మాపై నమ్మకంతో ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీని సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వండ్లకొండ కుమారస్వామి,సగర (ఉప్పర) కులానికి చెందిన తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై నలబోల శంకర్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్, జర్నలిస్టు నల్లపు రాజు, సంఘం సభ్యులు పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం,సోమ రాజన్న, సోమ సాంబయ్య,వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశేటి శంకరయ్య,మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాజపేట హైస్కూల్ లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### -ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మండలం రాజపేట జెడ్పి హైస్కూల్ లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరిపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గా బాలు, డీఈఓ గా చందు, ఎంఈఓ గా నరసింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పవన్ లు విధులు నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయులుగా పవన్, భార్గవి, సంతోష్ లు వ్యవహరించి చక్కటి విద్యా బోధన చేయడంతో వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్ యాదవ్, ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



## ఏడిఏ విజయ చందర్

**తొర్రూరు : నేటి ఫోకస్ న్యూస్:**

తొర్రూరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ విజయ చంద్ర అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎరువుల షాపులలో అధిక ధరలకు అమ్మి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. యూరియా కొరత లేదని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పమన్నారు. ఈ తనిఖీలో తొర్రూర్ వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలు

**జనగామ జిల్లా:నేటి ఫోకస్ న్యూస్:**



మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొడకండ్ల మండలం,రామవరం గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొడగాని నవీన్ ఆధ్వర్యంలో మహారాజ్ ఛత్రపతి శివాజీ 395 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన వీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు సిందే రామోజీ,ప్రధాన కార్యదర్శి మేటి సోమరాములు, గ్రామ ఉపాధ్యక్షుడు మోర్తాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి గరిడే శీనివాస్, కాంటారి సురేష్,మేటీ నరసింహస్వామి,గరిడే మల్లయ్య, ఆరె సంఘం సభ్యులు పూర్ణచందర్, మహేష్, సునిల్, మేటి ఉదయ్, శ్రావన్,ప్రజలు పాల్గొన్నారు.



# ఫర్నిచర్ షాప్ దగ్ధం దురదృష్టకరం

### -సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధితుడికి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**



లక్షలాది రూపాయల వ్యయంతో కూడిన ఫర్నిచర్ షాప్ కాలి బూడిద కావడం చాలా దురదృష్టకరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి పట్టణం 23వ వార్డుకు చెందిన జీవన్ ఫర్నిచర్ షాప్ మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు కాలి బూడిద అయింది. విషయం తెలుసుకున్న ఆయన బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితుడిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంలో నష్టం అంచనా వేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారులు ఇచ్చే నివేదికను ప్రభుత్వానికి పంపి సాయం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ లు వెంకటేష్, ఎల్ఐసి కృష్ణ, బి. కృష్ణ, నక్క రాములు, సమన్వయకర్త సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వాముల ఇరుముడి వేడుకలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాల ధారణ మనుషులలోని దుర్గుణాలను దూరం చేసి దైవ చింతనను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అనంతరం శివ స్వాములకు 50 వేల విరాళం అందజేసి శివానుగ్రహం పొందారు.